గ్రేటర్ కమిషనర్‌గా అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 14 : వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్‌గా అశ్విని తానాజీ వాకడే నియమితులయ్యారు. వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను గ్రేటర్ కమిషనర్‌గా నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో గురువారం మధ్యాహ్నం కార్పొరేషన్‌లో కమిషనర్‌గా అశ్వినీ తానాజీ వాకడే బాధ్యతలు స్వీకరించారు. ఇంత కాలం ఇన్‌చార్జి కమిషనర్లతో కాలం గడిపిన ప్రభుత్వం ప్రస్తుత ఎన్నికల సమయంలో గ్రేటర్‌కు పూర్తి స్థాయి కమిషనర్‌ను నియమించింది. కాగా, గ్రేటర్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడే మర్యాదపూర్వకంగా మేయర్ గుండు సుధారాణిని కలిశారు. ఆమె చాంబర్‌కు వెళ్లి పూల మొక్కను అందజేశారు. అలాగే, బల్దియా అధికారులు, ఉద్యోగులు కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, పీఆర్‌వో ఆయూబ్ అలీ, పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన గ్రేటర్ కమిషనర్

హనుమకొండ : గ్రేటర్ వరంగల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశ్విని తానాజీ వాకడే గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను అందించారు. కాగా, అశ్విని తానాజీ వాకడేకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

విధులను అశ్రద్ధ చేయవద్దు : సీపీ

సుబేదారి, మార్చి14 : విధులను నిర్లక్ష్యం చేయవద్దని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందికి మూడు రోజుల శిక్షణ తరగతులను గురువారం సీపీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పీఎస్‌వో భద్రత కల్పిస్తున్న వ్యక్తులకు శత్రువుల నుంచి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. భద్రతా సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రత్యేక శిక్షణ తీసుకోవాలన్నారు. అన్ని రకాల ఆయుధాలపై అవగాహన ఉండాలన్నారు. సమావేశంలో అదనపు డీసీపీలు సురేశ్‌కుమార్, రవి, ఏసీపీ తిరుపతయ్య, ఆర్ఐలు సృజన్ రాజ్, శ్రీధర్, చంద్రశేఖర్, పోలీసు సంఘం అధ్యక్షుడు శోభన్ పాల్గొన్నారు.

బెటాలియన్‌లో భవన నిర్మాణాలకు శంకుస్థాపన

కరీమాబాద్, మార్చి 14: మామునూరు నాలుగో బెటాలియన్‌లో అధికారులు, సిబ్బంది అవసరాల కోసం తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 19 భవన నిర్మాణాలకు టీఎస్ఎస్పీ అదనపు డీజీపీ స్వాతి లక్రా గురువారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది కోసం ఆధునిక హంగులతో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బెటాలియన్‌కు 19 భవనాలు మంజూరు చేసిన అదనపు డీజీపీ స్వాతి లక్రా, స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం రమేశ్‌కు మామునూరు కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : రేవూరి

పరకాల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

పరకాల/నడికూడ/గీసుగొండ, మార్చి 14: అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పెండింగ్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో రూ.పది కోట్ల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోడెపాక సుమలత పాల్గొన్నారు. అలాగే గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జాతరపై సమీక్షించారురు. ఈనెల 17 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీపీ భీమగాని సౌజన్య, ఈవో శేషగిరి, ఎంపీటీసీ గోపాల్ పాల్గొన్నారు. కాగా, గ్రేటర్ 15వ డివిజన్ రెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన డీసీసీబీ బ్రాంచ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, డైరెక్టర్ దొంగల రమేశ్, కార్పొరేటర్ మనోహర్ పాల్గొన్నారు.

రేపు మెగా జాబ్ మేళా

సుబేదారి, మార్చి 14 : వరంగల్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో ఐఎంఐ ఫౌండేషన్ ట్రస్ట్ సహకారంతో ఆదివారం హనుమకొండ కాకతీయ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల నుంచి 3వేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగులు bit.iy/jmform లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, CHOUTAPALLY GOUTHAMI, D/o. CHOUTAPALLY RAJENDER (Old Name), R/o. 16-8-268, Abhanikunta, Warangal Dist., T.S., I have changed my name as PITTA SUDHA, W/o. PITTA SATHISH (New name). NTW-00

CHANGE OF NAME
★I, SHANIGARAM NARSIMHA SWAMY (New Name), previously called SENIGARAM NARSIMHASWAMY (Old Name), R/o. H.No. 4-4-92/1, Kumarpally, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly declare. NTW-00

VEHICLES FOR SALE

★TS06UB 6128 MARUTI RITZ Diesel-P Galif Mazam Mohammad 2016, AP25AD 3601 JOHN DEERE 5310 HARVESTER Chiranjeevi Reddy Yella 2010, Auction Date: 16-03-2024, Venue: Shriram Auto Mall India Ltd., Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 4-316, 4-317, 4-318, Ground Floor, Parkal, Warangal. Cell: 9704123166, 9989766426. NTW-14028

VEHICLES FOR SALE
★TS24T 7904 APE Xtra LDX BS6 Diesel Venkateshwarlu Bejjala 2020, TS24T 7352 APE Xtra LDX BS6 Diesel Baggi Raju 2020, TS24H 8819 SONALIKA DI 745 Ramdhan Mudu 2023, Auction Date: 16-03-2024, Venue: Shriram AutoMall India Ltd. Punnel Cross Road, Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 15-1-237, 2nd Floor, Opp: L.B. College, Mulugu Road. Cell: 9849981545, 9966196881. NTW-14028

CHANGE OF NAME
I, KUNDARAPU SARALADEVI (New Name), previously called ELUKURTHI SARALA DEVI (Old Name), R/o. H.No. 31-3-759, Parimala Colony, Waddepally, Hanamkonda, Hanumakonda Dist.-506370, T.S., India. solemnly declare.

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఎరుపెక్కిన మార్కెట్

- మిర్చి బస్తాలతో నిండిపోయిన ఎనుమాముల యార్డులు
- లక్షా 20 వేలకు పైగా బస్తాల రాక
- రూ. 44 వేలు పలికిన సింగిల్ పట్టి

మిర్చి బస్తాలతో నిండిన మార్కెట్ యార్డు

కాశీబుగ్గ, మార్చి 14: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం గురువారం ఎర్ర బంగారంతో నిండిపోయింది. లక్షా 20 వేలకు పైగా మిర్చి బస్తాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో రాత్రి వరకు కాంటాలు నిర్వహించినట్లు చెప్పారు. మర్చి యార్డులతోపాటు అపరాలు, పత్తి యార్డులు, అంతర్గత రోడ్లు మిర్చి బస్తాలతో దర్శనమిచ్చాయి. మిర్చి రాక పెరగడంతో అడ్డి, ఖరీదుదారులతోపాటు దడువాయి, గుమస్తాలు, హమాలీలు, ఇతర కార్మిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మార్కెట్‌కు 6 లక్షల క్వింటాళ్లకు పైగా మిర్చి వచ్చినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. తేజ రకం క్వింటాల్‌కు రూ. 20,100, వండర్‌హాట్ రూ. 18 వేలు, యుఎస్ 341 రకం రూ. 17 వేలు, దేశీ రకం మిర్చి రూ. 36 వేలు, సింగిల్ పట్టి రూ. 44 వేలు, తాలు రకం రూ. 8500 ధర పలికినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి.

పక్క రాష్ట్రాల నుంచి మిర్చి రాక

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో అమ్ముకునేందుకు పక్క రాష్ట్రాల నుంచి రైతులు మిర్చిని తరలిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున రైతులు మిర్చిని తీసుకొస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మహారాష్ట్ర నుంచి 341 మిర్చి రకం అధికంగా వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి అత్యధికంగా చపాట, 341 రకాలు వచ్చాని చెప్పారు. పక్క రాష్ట్రాల్లో మిర్చి ధర తక్కువగా ఉండడంతో ఇక్కడకు వస్తున్నట్లు వెల్లడించారు.

రికార్డు స్థాయిలో సింగిల్‌పట్టి ధర

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం సింగిల్ పట్టి మిర్చి రికార్డు స్థాయిలో క్వింటాల్‌కు రూ. 44 వేలు పలికింది. ఈ సీజన్‌లో అత్యధికంగా ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు సింగిల్ పట్టి రకం మిర్చి మార్కెట్‌కు 800 క్వింటాళ్లు వచ్చినట్లు చెప్పారు.

బీజేపీకి అభ్యర్థులు లేరు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- పలు చోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి, మార్చి 14 : బీఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లిన వాళ్లే బీజేపీ ఎంపీ అభ్యర్థులు అవుతున్నారని, ఆ పార్టీకి అభ్యర్థులు లేరని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చి చెప్పారు. గురువారం భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరూరి రమేశ్‌ను వెళ్లకుండా ఆ పార్టీ నాయకత్వం ఆపి ఉండొచ్చని, ప్రొఫెసర్ సీతారాం నాయక్, జలగం వెంకట్రావు వంటి వాళ్లు బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని తెలిపారు. రాముని పేరు మీద బీజేపీ ఓట్లడుగుతుందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 17 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నూతన రేషన్‌కార్డుల ప్రక్రియ సైతం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. స్వశక్తి మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను హైదరాబాద్‌లో విక్రయించేలా ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం కల్లా ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే, ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలకు వివిధ అభివృద్ధి పనుల కింద రూ.9.07కోట్లు మంజూరు కాగా, వాటిని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి తీర్చేందుకు నియోజకవర్గానికి రూ.3.50కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. తర్వాత ఆర్టీఏ అధికారుల సంఘం క్యాలెండర్, డైరీలను మంత్రి పొన్న ప్రభాకర్ ఆవిష్కరించారు. రెడ్డి, ఆరె కుల సంఘాల ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీసీఈవో విద్యాలత, ఆర్డీవో వెంకటేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశ్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నాగారావు, పీఆర్, ఆర్‌అండ్‌బీ ఈఈలు శంకరయ్య, రాజు, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి ఎంపీపీలు జక్కుల అనిత, మేకల స్వప్న, జడ్పీటీసీ వంగ రవి, వైఎస్ ఎంపీపీలు మాడుగుల ఎజ్రా, తంగెడ నగేశ్, డీఈలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న కడియం కావ్య

భద్రకాళి సన్నిధిలో కావ్య

వరంగల్, మార్చి 14 : నగరంలోని భద్రకాళి అమ్మవారిని వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య గురువారం దర్శించుకున్నారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమె పేరును ప్రకటించిన నేపథ్యంతో ఆలయానికి విచ్చేసిన ఆమెను అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులను కలిసిన కడియం కావ్య

హనుమకొండ : రాజ్యసభ మాజీ సభ్యుడు, కెప్టెన్ లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, సతీశ్‌బాబును బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గురువారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కడియం కావ్యకు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

బాధితులకు పరామర్శ

రాయపర్తి, మార్చి 14: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఆరెగూడెం గ్రామానికి చెందిన ఇటికాల భానుప్రకాశ్, పెర్కవేడుకు చెందిన నన్నెబోయిన వెంకటయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అలాగే, సూర్యాతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కిషన్‌నాయక్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, ఎంపీపీ అనిమిరెడ్డి, జడ్పీటీసీ కుమార్, సుధీర్‌రెడ్డి, తారాశ్రీ రాజబాబు, వీరస్వామి, అనూషా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : చంద్రయ్యపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది తిరుపతిరెడ్డి తల్లి సరోజన(72) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని సరోజన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

గంగదేవిపల్లి సందర్శన

గీసుగొండ, మార్చి 14 : ఏపీలో పనిచేస్తున్న అంబుడ్స్‌మెన్ సభ్యులు 30 మంది ఎన్ఐఆర్డీ ఆధ్వర్యంలో గురువారం గంగదేవిపల్లి గ్రామంలో జరుగుతున్న ఈజీఎస్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో మోహన్‌రావు వారికి ఈజీఎస్ ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతలు, పల్లె పకృతివనాలు, శ్మశానవాటికలు, క్రీడా ప్రాంగణాలు, వాటి ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్పీఎం తిరుపతి, ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

బాలుడికి ప్రాణదానం చేసిన 'యశోద'

మాట్లాడుతున్న యశోద హాస్పిటల్స్ డాక్టర్ వరుణ్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, మార్చి 14 : ప్రమాదకర స్థితిలో ఉన్న మెదడువాపు వ్యాధి రోగికి సరైన సమయంలో చికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు యశోద హాస్పిటల్స్ న్యూరాలజిస్ట్ డాక్టర్ జీ వరుణ్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తొర్రూరు మండలం కన్నాయిగూడేనికి చెందిన బీ వినయ్‌కి జ్వరం, తలనొప్పి, ముక్కు కారడం, తుమ్ములు లక్షణాలు ఉండగా ఎక్కడ చికిత్స చేసి నా మార్పు లేకపోవడంతో హైదరాబాద్ మలక్‌పేట యశోదా దవాఖానకు తీసుకొచ్చినట్లు తెలిపా రు. అతడిని పరీక్షించగా శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉండడంతో వైద్యబృందం వైరల్ మెనింజ్ సిఫలిటిస్‌గా గుర్తించి తగిన చికిత్స అందించినట్లు చెప్పారు. బ్రెయిన్ ఇమేజింగ్ ద్వారా యశోదా వైద్య బృందం ఈ సమస్యను సకాలంలో గుర్తించి మెదడువాపుతో పాటు సమస్యకు కూడా సమాంతరంగా చికిత్స అందించినట్లు తెలిపారు. సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ యూనిట్ హెడ్ శ్రీనివాస్, సీనియర్ మేనేజర్లు అశోక్‌కుమార్, వాసుకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

పర్వతగిరి, మార్చి 14: రూ. 1.80 కోట్ల వ్యయంతో పర్వతగిరి నుంచి సోమారం వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గురువారం ప్రారంభించారు. చింతనెక్కొండలో రూ. 3 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. దౌలత్‌నగర్‌లో రూ. 18 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని ప్రారంభించారు. కల్లెడలో రూ. 5 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చెరువుకొమ్ముతండాలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తర్వాత గ్రామంలో రూ. 3 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

ఐనవోలు: వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, డైరెక్టర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. బ్యాంక్ సేవలను రైతులు, ప్రజలకు విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బ్యాంక్ సీఈవో ఎండీ వజీర్ సుల్తాన్, డీసీవో నాగేశ్వర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్లు, ఎంపీపీ మధుమతి, ఎంపీటీసీ కల్పన, మున్సిపాలిటీ చైర్మన్ అరుణ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలని వైద్య విద్యార్థుల నిరసన

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య విద్యార్థులు

వరంగల్ చౌరస్తా, మార్చి14: వైద్య విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని కేఎంసీ విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గురువారం తరగతులు బహిష్కరించి కళాశాల పరిపాలనా భవనం నుంచి ప్రధాన ద్వారం వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కళాశాల అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయని, విద్యుద్దీపాలు లేకపోవడంతో విద్యార్థులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు కేఎంసీ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కేఎంసీ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై రూ. 3.45 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన నివేదికను అందజేసినట్లు కేఎంసీ ప్రిన్సిపాల్ వెల్లడించారు. వెంటనే నిధులు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

హమ్మయ్య.. రోడ్లేస్తున్నరు..!

'నమస్తే' కథనానికి స్పందన

శాయంపేట, మార్చి 14 : మండలంలోని కాట్రపల్లి, మాందారిపేట గ్రామాలకు వెళ్లేదారిలో అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ మొదలు పెట్టారు. దీంతో గ్రామాల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండలంలోని ప్రగతిసింగారం నుంచి కాట్రపల్లికి బీటీ రోడ్డేశారు. అయితే, నాణ్యత లేక వర్షాలతో సుమారు 500 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో కాంట్రాక్టర్ మళ్లీ బీటీ రోడ్డు వేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులు సూచించారు. కానీ వేయలేదు. దీంతో కంకర తేలి నర్సింహులపల్లి, కాట్రపల్లి, రాజుపల్లి తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడ్డారు. అలాగే, మాందారిపేట నుంచి పోచారం వరకు బీటీ వేసిన కాంట్రాక్టర్ కల్వర్టుల వద్ద చాలా దూరం బీటీ వేయకుండా వదిలేయడంతో ప్రజలు నరకం చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గత నెల 26న 'ఆర్నెళ్లు దాటినా రోడ్డు పనులు పూర్తి చేయలే'.. అని నమస్తే తెలంగాణ పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. పనులు జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ నేథ్యంలో ప్రగతిసింగారం నుంచి కాట్రపల్లి మధ్య అరకిలోమీటరు దూరం కొత్త బీటీ రోడ్డు పనులు గురువారం మొదలు పెట్టారు. కంకర పోసి రోలర్‌తో తొక్కిస్తున్నారు. కొత్త బీటీ వేస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ గోపి తెలిపారు. అలాగే, మాందారిపేట కల్వర్టు వద్ద బీటీ వేసి వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నమస్తే తెలంగాణకు మాజీ ఎంపీటీసీ గౌస్, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభించిన బీటీ రోడ్డు పనులు

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, మార్చి 14 : షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు ఏప్రిల్ 3 నుంచి జూన్ 2 వరకు ఉచిత వసతి, భోజనంతో డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్మోహన్ తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 26 వరకు tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాకు 100 సీట్లు, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలకు 100 సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, మార్చి 14 : గ్రేటర్ 9,10వ డివిజన్ అమృత థియేటర్ లైన్‌లో రూ.45 లక్షలు, 8వ డివిజన